శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## విజయోత్సవ సభలో బీద



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త - వైద్యం** ఎన్డీఏ కూటమి విజయోత్సవ సభలో టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర పాల్గొన్నారు. నెల్లూరు - తిరుపతిలో ఎన్డీఏ కూటమి 2 ఏళ్ల నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి విజయోత్సవ సభలో శాసన మండలి సభ్యులు, టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రపాల్గొన్నారు.

## వెన్నుపోటు కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

**మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి**



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడు సర్కార్ ప్రజలను వెన్నుపోటు పొడిచి రెండేళ్ళు పాలనకు నిరసనగా శుక్రవారం నిర్వహించిన వెన్నుపోటు కార్యక్రమానికి విచ్చేసి స్కూటర్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన వైసిపి కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకుపేరుపేరునా వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అందరి మద్దతుకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు.

## ఒత్తిడిని జయించే దివ్య ఔషధం యోగా

- ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగ ఉత్తమ మార్గం
- ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల
- ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో థీమాటిక్ సామూహిక యోగా కార్యక్రమానికి విశేష స్పందన



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త - కలెక్టరేట్** నేటి ఉరుకుల పరుగుల జీవితంలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళనలను అధిగమించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా అత్యుత్తమ సాధనమని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల పేర్కొన్నారు. మన జీవనశైలిని ఆరోగ్యవంతంగా, సమతుల్యంగా తీర్చిదిద్దే గొప్ప జీవన విధానం యోగ అని ఆయన అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21)ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర2026 కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన థీమాటిక్ సామూహిక యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, నగర మేయర్ సుజాతతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం యోగా గురువు సలీనా పర్యవేక్షణలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మేయర్, వివిధ శాఖల అధికారులు, యోగా సాధకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహికంగా యోగాసనాలు ఆచరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమన్వయాన్ని పెంపొందించే సమగ్ర ఆరోగ్య సాధనమని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న డయాబెటిస్, రక్తపోటు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతిరోజూ కొద్దిసేపు యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని చెప్పారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు యోగాను అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సొంతం చేసుకోవచ్చని సూచించారు. యోగాను ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర2026 కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెన్షియల్ అసోసియేషన్ల సహకారంతో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎస్.కె. హజర్ అలీ, డీఎస్డీఓ జసీమ్, పలువురు జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, యోగా సాధకులు, ప్రజలు పాల్గొన్నారు.



# వెన్నుపోట్లకు ఆద్యుడు చంద్రబాబే






**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే కాదు దేశంలో వెన్నుపోట్లకు చంద్రబాబు ఆద్యుడని, ఆయన చేసిన మోసాలను మాటల్లో చెప్పేందుకు వీలు కాదని, దానిని ప్రత్యేకంగా ఒక పుస్తకం రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం స్థానిక రుక్మిణి కళ్యాణ మండపం నుంచి బజార్ సెంటర్ వరకు వెన్నుపోటుకు రెండేళ్ల నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి అయినా అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం 20 శాతం అయినా హామీలను నెరవేస్తారన్నారు. కానీ చంద్రబాబు మాత్రం ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కారన్నారు. ప్రస్తుతం రైతుల సంక్షేమాన్ని మేమే చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం యూరియా కోసం రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అదేవిధంగా మెగా డీఎస్సీ పేరుతో రకరకాల జీవోలను విడుదల చేసి నిరుద్యోగ యువకుల జీవితాల్లో అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. గతంలో వైసీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చారన్నారు. ప్రస్తుతం కోవూరు నియోజకవర్గంలో కొత్తగా వచ్చిన నేతలు తామేదో ఈ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నామని గొప్పలు చెప్పడం సరికాదన్నారు. ఆ కుటుంబానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎంపీ సీటు ఇచ్చి, టీటీడీలో చోటు కల్పించి ఒక గుర్తింపు ఇస్తే చివరికి జగన్‌మోహన్‌రెడ్డినే విమర్శించడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించేందుకు కోవూరు ప్రజలు ఆరాటంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలోనే 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించిన నేత ఆయనే అన్నారు. పార్టీ ఆవిర్భాంలోనే రెండు సీట్లు గెలుచుకుంటే అందులో ఒక సీటు ప్రసన్నకుమార్‌రెడ్డిదే అని కితాబిచ్చారు.

**నడమంత్రపు సిరి నీ ఆటలిక చెల్లవు** పిల్లనిచ్చిన మామనే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదని మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. చంద్రబాబు నాయుడుకు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్యనే అన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఈ పాలనలో లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గంలో వైసీపీ పోటీ చేయదని, తెలుగుదేశం పార్టీ అబద్ధపు భూటకపు ప్రచారాలు చేస్తుందని, ఆ నడమంత్రపు సిరిని తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని ఐదు భాగాలుగా విభజించి ఒక్కొక్క భాగానికి ఒక వ్యక్తిని నియమించి వారి ద్వారా పనులు సాగుతున్నాయే తప్ప అసలు సిసలైన టీడీపీ వారినకి ప్రస్తుతం పార్టీలో విలువ లేదన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్థానిక నాయకులకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి పనులు చేశామే తప్ప ప్రస్తుతం కాంట్రాక్టర్ పాలన లాగా తాము చేయలేదన్నారు. గతంలోనే పెద్దాయన, మాజీ మంత్రి ఏసీ సుబ్బారెడ్డి ఒకే ఒక మాట చెప్పారని, జిల్లాలో ఎవరితోనైనా పెట్టుకోండి కానీ, ఏటి అవతల ఉన్న కోవూరు వారితో పెట్టుకోవద్దని అప్పుడే చెప్పారన్నారు. కోవూరు ప్రజానీకానికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. ఈ ర్యాలీలో నాయకులు , కార్యకర్తలు నల్లచొక్కాలు ధరించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి, రాష్ట్ర పీఏసీ సభ్యుడు ప్రసన్నకుమార్‌రెడ్డి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు కె. అనిల్‌బాబు, వీరి చలపతిరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు నరసింహులురెడ్డి, కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అనూప్‌రెడ్డి, శేషగిరి, మావులూరు శ్రీనివాసులురెడ్డి, సతీష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ప్రసాద్, పెద్ద సంఖ్యలోనేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలనలో ప్రజలను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వం

క్షప్రభుత్వ రెండేళ్ల పాలనకు నిరసగా నగరంలో వైకాపా భారీ ర్యాలీ

క్ష ప్రభుత్వంపై ధ్వజమొత్తిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి





**నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-విద్య** ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైనా ఏ హామీని పూర్తిచేయకుండా అన్నీ వర్గాల ప్రజలను నిలువునా కూటమి ప్రభుత్వం మోసగించిందని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూరైన సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు , తిరిగి విఆర్‌సి సెంటర్ వరకు ప్లకార్డులు, ఫెక్సీలు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి మాట్లాడుతు రెండేళ్ల పాలనలో రాష్ట్రంలోని అందరిని చంద్రబాబు మోసగించారన్నారు. మహిళలు, విద్యార్థులు, యువత, రైతులు, ఉద్యోగులు, నిరోద్యోగులు నిలువునా మోసపోయారన్నారు. మెగా డిఎస్సీతో అవినీతికి పాల్పడి ఉద్యోగాలను అమ్ముకున్న చరిత్ర కూటమి ప్రభుత్వానిదని ఆరోపించారు. స్వతంత్రం వచ్చిన అనంతరం ఏ రాష్ట్రంలోకూడా జరగని విధంగా ఆంద్రాలో డిఎస్సీ ఉద్యోగాల్లో భారీ స్థాయిలో అవినీతి జరిగిందన్నారు. విద్యార్దులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా వారి జీవితాలను నడ్డి రోడ్డుపై వేసిన ఘనత చంద్రబాబుదని దుయ్యబట్టారు. ఆడబిడ్డ నిధి కింద రూ.1500 ఇస్తామని రాష్ట్రంలోని కోటి మంది మహిళలను దగ్గా చేశారన్నారు. నిరుద్యోగ బృతి కింద రూ.3000 ఇస్తామని ఎన్నికల హామీల్లో ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ ఊసే ఎత్తలేదని ఏద్దేవా చేశారు. అలాగే 50ఏళ్ల వారికి పెన్షన్ పదకం అటకెక్కిందని, వృద్దులు, వికలాంగులు నూతన పెన్షన్ కోసం క్యూలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం రూ.20000 అందలేదని, ఏడాదికి ఆరు సిలెండర్లను ఇచ్చిన ధాకలాలు లేన్నారు. రెండేళ్ల వెన్నుపోటు పాలనతో ఎన్నడూ లేనంద విధంగా ప్రజల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గుర్రైందన్నారు. గడిచిన వైకాపా ఐదేళ్ల పాలనలో ఎన్నో విపత్తులను ఎదుర్కొన్న సంక్షేమాన్ని ఎనాడూ ఆపలేదన్నారు. ఆ సంక్షేమాన్ని చూసిన ప్రజలు మళ్లీ జగన్ ముఖ్యమంత్రిని చేయ్యాలని భావిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో వైకాపా అధికారంలోకి రావటం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నగర నియోజకవర్గ నేతలు, కార్పోరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సమిష్టి కృషితోనే నగరపాలక సంస్థకు ఐఎస్ఓ గౌరవం : కమిషనర్ వైఓ.నందన్



**నెల్లూరు కార్పోరేషన్, జూన్ 12 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పౌరసేవలలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తుందని గుర్తిస్తూ ఇంటర్‌నేషనల్ స్టాండర్డ ఆర్గనైజేషన్ మూడు విభాగాలలో ఉత్తమ ప్రతిభ సర్టిఫికెట్లను ప్రధానంచేసిందని ఇలాంటి గౌరవం పొందడంలో ప్రజా ప్రతినిదులు, కార్పోరేషన్ అన్ని విభాగాల అధికారులతోపాటు నగర ప్రజల సమిష్టి కృషి ప్రధాన భూమికగా పోషించిందని కమిషనర్ వైఓ.నందన్ హర్షం వ్యక్తం చేశారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో ఒక వీడియో ప్రకటన ద్వారా సందేశాన్ని కమిషనర్ శుక్రవారం తెలిపారు. హెచ్‌వైఎం ఇంటర్‌నేషనల్ సర్టిఫికెట్స్ సంస్థచే సూర్తిస్తాయిలో ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించిన అనంతరం సంతృప్తికర ఫలితాలు అందుకున్నాక ఆసంస్థ నుంచి ఐఎస్ఓ 9001, 14001, 50001 సర్టిఫికెట్లను ఎండి శివయ్యచే పట్టణ పురపాలక శాఖామంత్రి డాక్టర్ పి.నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాంసుశుక్లాల సమక్షంలో అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తదెలిపారు.

**ఉత్తమ పౌరసేవలు :** ఐఎస్ఓ 900ల సర్టిఫికెట్‌ను ఉత్తమ పౌరసేవలు, యాజమాన్య నిర్వహణ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహణ తీరు, కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, నిర్దేశించిన గడువులోపు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం అంశాలపై లభించిందని తెలిపారు.

**పారిశుద్ధ్య, నిర్వహణ, బయో మైనింగ్ :** ఐఎస్ఓ 14001 సర్టిఫికెట్‌ను నగరపాలకసంస్థ పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణ బయోమైనింగ్‌ద్వారా లెగసి వేస్ట్ క్లీయర్ చేయడం లెగసీ, క్లియర్‌ప్లాంట్లలో నూతనంగా ఎకో పార్కులను ఏర్పాటు చేయడం అంశాలకు అలభించిందని వివరించారు.

**గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడం, సోలార్ ఎనర్జీకి ప్రాధాన్యత:** ఐఎస్ఓ 50001ల సర్టిపికెట్‌ను గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడం సోలార్, ఎనర్జీకీ ప్రాధాన్యత కల్పించడం, అన్న క్యాంటిన్‌లు ఏసిబస్ స్టాప్‌లు, నగరపాలకసంస్థ కార్యాలయంలో సోలార్ ఎనర్జీ వినియోగించడ విద్యుత్ ఆదా ఎల్ఈడి బల్బుల వినియగం అంశాలలో సర్టిఫికెట్ సాధించామని కమిషనర్ ప్రకటించారు. పట్టణ పురపాలక మంత్రి డాక్టర్ పి.నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్సుశుక్ల నగరపాలకసంస్థ దేవరకొండ సుజాత అశోక్, డిప్యూటి మేయర్‌లు రూప్‌కుమార్ యాదవ్, సయ్యద్ తహసీన్, అన్ని డివిజన్ల కార్పోరేటర్లు ఇతర ప్రజాప్రతినిధుల సహకారం ఎనలేనిదని కమిషనర్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. నగరపాలకసంస్థలో పనిచేస్తున్న శానిటేషన్; ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ రెవెన్యూ అధికారులు సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు అందరి సహకారంతోనే ఇంతటి గౌరవాన్ని సాధించామని కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో కూడా ఉత్తమ ర్యాంకును సాధించే దిశగా అడుగులేస్తున్నామని కమిషనర్ ఆకాంక్షించారు.

## గ్రామ సభ లోపల సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల**




**నెల్లూరు, జూన్ 12 ప్రభాతవార్త - కలెక్టరేట్** రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యాయాలు పర్యటనల కార్యక్రమంలో భాగంగా శుక్రంవారం జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల వెంకటాచలం మండలం పాలిచేర్లపాడులో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యల పై అర్జీలను స్వాకరించారు. ఎక్కువ శాతం భూ రీ సర్వే, చుక్కల భూములు, అడంగల్, పించనుకొరకు ధరకాస్తులు, తదితరములు రాగా వాటిని సంబందిత అధికారులకు అందిస్తూ వచ్చే వారం నిర్వహించే గ్రామ సభ లోపల సమస్యలను పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పొలాల మధ్య దారి విషయమై జిల్లా కలక్టర్ మాట్లాడుతూ ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్య ధోరణిలో సమస్యను పరిష్కరించుకోవాలని, అధికారుల సహాయం అవసరమైతే తప్పకుండా అధికారులు సాయం అందిస్తారన్నారు. గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే గ్రామ పెద్దల సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. రెవిన్యూ డివిజినల్ అధికారి నాగ అనూషా, మండల రెవిన్యూ అధికారి సారంగ పాణి, మండల అధివృద్ధి అధకారి కల్పన, మండల విద్యా శాఖాధికారి సుదీర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఏఎస్పీ (ఏఆర్)గా బాధ్యతలు స్వీకరించిన పి.వి. అప్పారావు



**నెల్లూరు క్రైమ్, జూన్ 12, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా పోలీసు శాఖలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్)గా నియమితులైన పి.వి. అప్పారావు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రిపోర్ట్ చేసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సి.హెచ్. సౌజన్యని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పి.వి. అప్పారావు గతంలో ఆక్టోపస్ విభాగంలో, విజయనగరం జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.

## అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన సిఎం చంద్రబాబు సర్కార్

**మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి**





**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** సూపర్‌సిక్స్‌తో పాటు 143 హామీలకు మంగళం పాడి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన సిఎం చంద్రబాబు సర్కార్‌కు త్వరలోనే ప్రజలు చమరగీతం పాడుతారని వైకాపా కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్. మాజీ ఎమ్మెల్యే రామిరెడిడ ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు పేరుతో నిరసన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. స్తానిక వైసిపి కార్యాలయం నుంచి బీపీఎస్ సెంటర్ మీదుగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహంచారు. జై జగన్‌అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను అబద్దపు హామీలతో గద్దెనెక్కిందని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా డిఎస్‌సి నిర్వహించామని లేనిపోనీ గొప్పలు చెప్పుకుంటూ అక్రమాలను, అన్యాయాలను ప్రజలకు తెలియకుండా దాచిపెట్టారని తెలిపారు. ఈ డిఎస్‌సిపై సిబిఐ ఎంక్వైరీ చేయించాలని ఆదే విధంగా కావలిలో జరిగిన టువంటి మనీ స్కామ్‌లో ప్రజలరందరికి తెలిసిన తొంగలను సిబిఐ ద్వారా విచారించి కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అక్రమ గ్రావెల్ రవాణాను అడ్డుకొని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, నియోజకవర్గం, మండలాల, గ్రామాల వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే అభిమానులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 'మేకపాటి' ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్ళు నిరసన కార్యక్రమం



**ఆత్మకూరు ,జూన్12,ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం "వెన్నుపోటుకు రెండేళ్ళు" నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జోరుగా వర్షం కురుస్తున్నా బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి ఆర్టీసి డిపో వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మేకపాటి విక్రమ్‌రెడ్డి భారీ ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలు పక్కన పెట్టి సొంత ప్రయోజనాలకి ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందని విమర్శించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం సభలో పాల్గొన్న

**వేమిరెడ్డి దంపతులు**



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కూటమి నేతలు ఖిరెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, మంత్రి నారాలోకేష్, బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు సీఎం చంద్రబాబు నాయుడుని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌ని యువనేత నారా లోకేష్‌ని ప్రత్యేకంగా కలిశారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని పలు సమస్యలను ఎంపీ తెలిపారు. అలాగే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంభంధించి వారికి వివరించారు.



## ఎస్ఐఆర్‌కు బూత్‌లెవల్ ఏజెంట్లు సహకరించాలి



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 15వ తేది నుంచి జరగనున్న ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి బూత్ లెవల్ ఏజెంట్లు కూడా సహకారం అందించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లతో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్‌కు సంబంధించిన బీఎల్ఏలు ఓటరు లిస్టులో చనిపోయిన వారి పేర్లు, గ్రామంలో లేని వారి పేర్లను గుర్తించి సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా బీఎల్‌వోలకు అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏలు పూర్తిస్థాయిలో సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా తగు సహకారం అందించాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లుగా నియమించిన రాజకీయ పార్టీలు బల్క్‌గా దరఖాస్తులను సమర్పించడానికి వీలు లేదన్నారు. అదేవిధంగా సెలవు దినాల్లో నిర్వహించే ప్రత్యేక ప్రచార దినాల్లో అన్ని పార్టీలకు చెందిన బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సమీక్షలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, అన్ని పార్టీల బీఎల్ఏలు ఉన్నారు.

## శాంతి భద్రతల నివారణకే కార్డన్ సెర్చ్





**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కోవూరు పంచాయతీ పరిధిలోని రాళ్లమిట్ట ప్రాంతంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలతో పాటు ప్రజల్లో పోలీసులు ఉన్నారనే భావనను పెంపొందించే దిశగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువత ప్రస్తుతం సమాజంలో మత్తు పదార్థాలకు ఆన్‌లైన్ కార్యక్రమాలకు బానిస అవుతున్నారని, దాని వలన వారి భవిష్యత్తే అంధకారంగా మారుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి కార్యక్రమాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదన్నారు. ముఖ్యంగా ఈ కాలనీలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వారి పేర్లు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతానికి ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్నా, నివాసం ఉంటున్నా అటువంటి వారి వివరాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి పత్రాలు లేని 11 మోటార్ సైకిళ్లు, రెండు ఆటోలను సీజ్ చేశారు. వీటికి సరైన పత్రాలు ఉంటేనే సంబంధిత యాజమానులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై ముత్యాలరావు, ఏఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు, సర్కిల్ పరిధిలోని పోలీసులు ఉన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్లతో సమీక్ష



**విడవలూరు, జూన్ 12 ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లతో సమీక్ష సమావేశాన్ని తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. బీఎల్ఏలు నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులు సమర్పించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలు, పేర్ల చేర్పులు, తొలగింపులు, మార్పులకు సంబంధించిన అంశాలపై ఏజెంట్లకు అవగాహన కల్పించారు. సమావేశంలో రెవెన్యూ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## యానాదుల అభ్యున్నతికి సమష్టి కృషి అవసరం

**: పొట్లూరి శ్రీనివాసులు**



**కొడవలూరు,జూన్ 12 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో గోపాలరావు టాగూర్ స్మారక సమితి ఆధ్వర్యంలో, సమ్మక్క-సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం సహకారంతో నిర్వహించిన 'గిరిజన తెగలలో సామాజిక నాయకత్వం, సమైక్యత, సమస్యలు -పరిష్కారాలు' సదస్సు జరిగింది.ఇందులో యానా దుల సమస్యలు, వాటి పరిష్కారాలపై నిర్వహించిన ప్రత్యేక సెమినార్లో యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి, నెల్లూరు వాసి,పొట్లూరి శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు.యానాది తెగ ప్రజలు విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించిన ఆయన, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడంతో పాటు సామాజిక సమైక్యతతో ముందుకు సాగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అనంతరం ఆయన సేవలను గుర్తించిన నిర్వాహకులు పొట్లూరి శ్రీనివాసులను సాలువాలతో సత్కరించి ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, పరిశోధకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ

**- శ్రీనివాసులు మృతి**

**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో జడపల్లి శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందారు. కోవూరులోని ఎన్ఎస్ఆర్ కాలనీకి చెందిన శ్రీనివాసులు గత కొంత కాలంగా మానసిక స్థితి బాగోలేక ఫ్లైఓవర్‌పై తిరుగుతుంటాడని పోలీసులు తెలిపారు. బ్రిడ్జి పక్కనున్న ఫుట్‌పాత్‌పై నిద్రపోతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతిచెందాడని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తటపర్తి సుభాషిణి పార్థివదేహానికి నివాళులర్పించిన తటపర్తి



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** శ్రీసాయి పద్మ ఏజెన్సీ అధినేత, ప్రముఖ ఆర్యవైశ్యులు తటపర్తి వెంకటసుబ్బారావు సతీమణి తటపర్తి సుభాషిని శుక్రవారం మృతి చెందడం జరిగింది. ఈసందర్భంగా కావలి మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశంయ మహాసభ కార్యదర్శి తటపర్తి రమేష్ కావలి పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరానలి కోరారు. అనంతరం తటపర్తి వెంకటసుబ్బారావుని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. కావలి శ్రీవాసవి వాకర్స్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ ప్రముఖులు పాల్గొని ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ఓటర్ లిస్టులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలి



**బుచ్చి జూన్ 12 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో రూరల్‌కి సంబందించి బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసి ల్దారు అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ఓటర్ లిస్టులో తప్పులు లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ఎలక్షన కమీషన్ ఎస్ఐఆర్ ఓటర్ లిస్టులో మార్పు లు చేర్పులు చేస్తున్నామని తెలిపారు. పన్నెండు వందలకు పైగా ఓట్లు ఉన్న బూతులను విడగొట్టడం జరుగుతుందని తెలిపారు. ఫైనల్ ఓటర్ లిస్టును ఈనెల 22 న ముద్రించడం జరుగుతుందన్నారు.

## కోరుకున్న కాలేజీలో చేర్చలేదని మనస్తాపంతో బాలిక ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, జూన్ 12, ప్రభాతవార్త:** జ్యోతి నగర్‌లో నివాసముంటున్న శేషగిరిరావు, గిరిజ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె లావణ్య ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ఎంసెట్ ప్రవేశ పరీక్ష రాసింది. తన స్నేహితులంతా విజయవాడలోని ఎస్ఆర్ యూనివర్సిటీలో చేరుతుండటంతో తనను కూడా అక్కడ చేర్పించమని తండ్రిని అడిగింది. అయితే, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో తనను చేర్పించలేనని తండ్రి చెప్పడంతో మనస్తాపానికి గురైన యువతి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకుంది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై బాధిత తండ్రి శేషగిరిరావు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ 12ఏళ్ళ సుపరిపాలనకు ప్రత్యేక పూజలు



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** పిఎం నరేంద్రమోడీ దేశానికి నాయక్వం వహిస్తూ 12ఏళ్లు పూర్తిచేసుకొన్న సందర్భంగా బిజెపి కావలి 1వ పట్టణ శాఖ అధ్యక్షులు మంద కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పాతూరు శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2014లో పిఎంగా మోడీ బాధ్యతలు చేపట్టి రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో చారిత్రాత్మక సంస్కరణలను అమలుచేసి భారత దేశాన్ని ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా నిలిపారని తెలిపారు. జాతీయ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో ప్రధానమంత్రి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్‌గా అవతరించాలని కోరుతూ శివాలయంలో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహ కోశాదికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జిల్లా కోశాధికారి సివిసి సత్యం, సీనియర్ నాయకులు మద్దిశెట్టి నరేంద్ర, పాతపాటి వెంకటరమణారెడ్డి, రంగనాథ్ సింగ్, జలదంకి ఎంపిటిసి కుట్టుబోయిన మాధవరావు యాదవ్, ఎస్‌సి, మెర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కటకం మనోజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాసులు, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి హెడ్‌పోస్టు మాస్టర్‌ను కలిసిన సాయిప్రసాద్



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని హెడ్‌పోస్ట్‌మాస్టర్ ఎం.హేమంత్‌సాయిని న్యాయవాది సామాజిక కార్యకర్తల ఐ.సాయి ప్రసాద్,ఎం.మాలకొండరెడ్డిలు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా తరువాత పెద్దపట్టణంగా కావలి ఉందని తపాలా సేవలు త్వరతగతిన అందించి ప్రజల మన్ననలు పొందాలని, డోర్ నెంబర్ల ప్రకారం బట్వాడా చేయాలని సూచించారు. పోస్టల్ హైయ్యర్ డినామినేషన్ స్టాంప్పు అందించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిరుద్యోగ డిగ్రీ పట్టభద్రుల జీవితభీమా సౌకర్యంను పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని కోరారు. పోస్టాఫీసు ముందు వినియోగదారులకు పార్కింగ్‌కు అవరోధాలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు పాల్గొన్నారు.

## మనబడి మన పండగా సందర్భంగా పాఠ్యపుస్తకాల పంపిణీ



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజాపరిషత్‌ఉన్నత పాఠశాల నందు హెచ్ఎం తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తకాలను పంపిణీ చేసి మనబడి మన పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 92శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనపరిచారని తెలిపారు. ఈ ఏడాది కూడా పాఠశాల సర్వతోముఖాభివృద్దికి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందితోపాటు గ్రామ ప్రజలు అందరూ తమవంతు సహకారాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రమేష్, జి.రాములు, ఎస్.చెంచయ్య, పి.శివరామయ్య, పి.పిరోజ్‌ఖాన్, జి.రాఘవరావు, కె.వెంకటరత్నం, డి.సుబ్బారావు, ఉపాధ్యాయినులు, బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు తమవంతుగా పూర్తిస్థాయిలో సహకరించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడ ుగుపాడు పంచాయతీ పరిధిలో సంచరిస్తున్న స్వచ్ఛ రథంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్, పనికిరాని ఇనుప వస్తువులను మీ ఇంటి దగ్గరకు వచ్చే స్వచ్ఛ రథానికి అందజేసి డబ్బులు కానీ, వస్తువులు కానీ తీసుకోవాలన్నారు. అదేవిధంగా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీలు ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సలీమ్, తదితరులు ఉన్నారు.

## పాఠశాలలు పునః ప్రారంభం

**- విద్యార్థుల సందడి**



**కోట, జూన్ 12 ప్రభాతవార్త :** వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలలు శుక్రవారం పునః ప్రారంభ మయ్యాయి. విద్యార్థులంతా ఉత్సా హంగా పాఠశాలలకు హాజరయ్యారు. వారికి ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. దీంతో ఆయా పాఠశాలల వద్ద సందడి వాతావరణం నెలకొంది. అదేవిధంగా హాస్టల్లో కూడా విద్యార్థుల రాకతో, వారి తల్లిదండ్రులతో హాస్టల్ ప్రాంగణమంతా సందడిగా కనిపించింది. పలు పాఠశాలల్లో కొత్తగా చేరిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## కావలి ఏరియా వైద్యశాలలో శిశవుల మార్పిడి



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** కావలి ఏరియా వైద్యశాలలో శిశు వుల మార్పిడి సిబ్బంది నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద, సభ్యులు జి.కళ్యాణి పార్వతీశంకర్ తదితర సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ శిశుల మార్పిడిపై తక్షణ విచారణ చేపటిట, బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావలిలోని ఏరియా వైద్యశాలలో మంగళవారం జరిగిన శివుమార్పిడి దుర్ఘటన ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణా లోపం, సిబ్బంది విధి నిర్వహణా నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఏ తల్లిదండ్రులైనా తమ బిడ్డే తమకు కావాలని కోరుకుంటారని ప్రసవవేదనను భరించి కనిన తన బిడ్డనే ఏ తల్లి అయినా కోరుకుంటారన్నారు. ఇది సక్రమంగా జరిగేలా చూసే బాధ్యత పూర్తిగా ఆ ఆసుపత్రిదేనని దీనిని పవిత్ర వృత్తిధర్మంగా భావించి సూపరింటెండెంట్ సిబ్బంది తమ బాధ్యతలను సక్రమబంగా నిర్వహిస్తేనే జరుగుతుందన్నారు. మగబిడ్డ, ఆడబిడ్డ ప్రసక్తి లేకుండా దర్మనిర్వహణ చేయాలని దీనికి విరుద్దంగా కావలి ఏరియా ఆసుపత్రిలో ఓ మహిళ 10గంటలకు ప్రసవించిన మగబిడ్డ స్థానంలో 12గంటలప్పుడు ఆడబిడ్డను ఇవ్వడం అనే సంఘటన జరగడం బిడ్డ తల్లి, బంధువులు ఆందోళన జరగడం దశాబ్దాల చరిత్రగల కావలి ఏరియా సుపత్రికి తీరని అవమానం అన్నారు. దీనిపై ఉన్నతాధికారులతో లోతైన విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఈ సంఘటనపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆదేశాలు ఇవ్వాలన్నారు.

## బుచ్చిలో ఇక నుండి డ్రోన్‌తో నిఘా : సిఐ



**బుచ్చి జూన్ 12 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలో ఇకపై డ్రోన్ కెమెరా సహాయంతో అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకుంటామని సిఐ శ్రీనివాసరావు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణం పెద్దూరు జగనన్న కాలనీలో గురు వారం తనిఖీలు చేపట్టారు. ప్రతి ఇంటిని జల్లెడి పట్టి అనుమానిత వ్యక్తులపై ఆరా తీశారు. నేర నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఇప్పటి వరకు తమ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరా లేదని జిల్లా ఎస్పి సహకారంతో డ్రోన్ కెమెరా అందించారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎస్ఐ సంతోష్‌రెడ్డి ఉన్నారు.

## నెల్లూరు రైల్వేస్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త - వైద్యం :** సౌత్ కోస్ట్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్ (జీఎం) సందీప్ మాథూర్ శుక్రవారం నెల్లూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన కార్యాలయ ప్రతినిధి పెంచల రెడ్డి జీఎంను కలిసి రైల్వేశాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని నివేదించారు. 2023లో ప్రారంభమై, ఇప్పటికే చాలా ఆలస్యమైన నెల్లూరు రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులను వేగవంతం చేయాలని, నియోజకవర్గ పరిధిలోని పలు రైల్వే క్రాసింగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంపీ కోరినట్లు తెలియజేశారు. బుచ్చిరెడ్డిపాళెం - ఊటుకూరు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 122, 128 లెవల్ క్రాసింగ్‌ల వద్ద నిర్మించే రైల్వే ఓవర్ బ్రిడ్జి రోడ్డు వెడల్పు 10 మీటర్లకు పెంచాలని కోరారు. కోవూరు నియోజకవర్గం పరిధిలోని టపాతోపు లెవల్ క్రాసింగ్ వద్ద పెద్ద కంటైనర్ లారీలు సులభంగా వెళ్లేందుకు, ట్రాఫిక్ జామ్ నివారణకు ఇక్కడి అండర్ పాస్‌ను రెండు వరుసలుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. కావలి పరిధిలో 156 లెవల్ క్రాసింగ్ పాత రోడ్డు క్రాసింగ్ పాయింట్ వద్ద కొత్తగా ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని కోరారు. దీంతో పాటు లెవల్ క్రాసింగ్ 143 (అల్లూరు రోడ్ బిట్రగుంట) వద్ద 3.5 మీటర్ల ఎత్తు గల కంటైనర్లు వెళ్లేలా ట్విన్ బాక్స్ (రెండు దారులు ఉన్న) అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని తెలిపారు. ముసునూరు లెవల్ క్రాసింగ్ 154 వద్ద కూడా రెండు దారులు ఉన్న అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలన్నారు. అలానే పెద్ద పావని రోడ్డు లెవల్ క్రాసింగ్ 158 వద్ద బ్రిడ్జి కింద నుంచి వెళ్లేలా అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని కోరారు.

### అన్నీ రంగాలలో వైఫల్యం చెందిన కూటమి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త - వైద్యం :** లా అండ్ ఆర్డర్ నుంచి సంక్షేమం వరకు అన్నీ రంగాల్లో కూటమి వైఫల్యం చెం దిందని రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి ఆరోపించారు. శుక్రవారం చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమంలో భాగంగా రూరల్ ఇంచార్జ్ ఆనం విజ యన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, భారీ సంఖ్యలో నాయకులు, మహిళలతో కలిసి మొయిళ్ల గౌరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామిలు గాలిలోకి వదిలి ప్రజలు కష్టాల్లోకి నెట్టిందన్నారు. రెండేళ్ల కూటమి పాలన విఫలం చెందిదన్నారు. రెండేళ్ల పాలనలోనే రూ 3.5 లక్షల కోట్ల అప్పులు చేసి అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు. ఈ రెండేళ్ల లోసంపద సృష్టి దేవుడెరుగు ప్రజలపై అప్పుల భారం మాత్రం భారీగా పెట్టారని దుయ్యపట్టారు. బాండ్లు ఇచ్చి మరీ సూపర్ సిక్స్ పేరుతో మహిళలకు సూపర్ మోసం చేశారని, ఆడబిడ్డ నిధికింద 18 సంవత్సరాల వయస్సు దాటినటువంటి ప్రతి మహిళకు రూ 1500 ఇస్తానని చెప్పి, అక్క చెల్లెమ్మలను మోసాగిం చారన్నారు. 50 ఏళ్ళు దాటిన బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు పెన్షన్లు ఇస్తామని చెప్పారని, ఇంతవరకు దాని ఉసే లేదని, రెండు సంవత్సరాలు నుంచి అర్హత పొందినటువంటి ఏ ఒక్క వ్యక్తికి ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. పెన్షన్లలో గత ప్రభుత్వంలో మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా అర్హత ఉన్న వాళ్ళందరికీ కూడా పెన్షన్ ఇచ్చే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని,ఒక పక్కన అవ్వ, తాతలను, వితంతు మహిళల్ని మోసం చేసారని తెలిపారు. అదేవిధంగా నిరుద్యోగ భృతి లేదని, ఉద్యోగాలు లేవు ఉపాధి కల్పన లేదన్నారు. మొదటి ఏడాది పాలనలో అమ్మఒడి, రైతు భరోసా ఎగురగొట్టారని తెలి పారు.దాదాపుగా యాభై శాతం పాలన అయిపోయిందన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో భాగంగా యా భై శాతం కాలం పూర్తవుతోందని, వాళ్లు ఎన్నికలలో ఇచ్చిన హామీలును నెరవేర్చక పోవడం, రాష్ట్ర అభివృ ద్ధిని తిరోగమనంగా చేయడం ప్రజల యొక్క మనుగడను ప్రశ్నార్థకంగా మార్చి అన్ని రంగాలలో వైఫల్యం చెందారన్నది స్పష్టంగా కనబడుతోందన్నారు. ఎన్నికల హామీలు గాలిలో కలిపేసి ప్రజలు కష్టాలలో నెట్టన చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసాం,పండగ చేసుకోండి అని మాట్లాడు తున్నారన్నారని ఎద్దేవా చేశారు. వందలాది హామీలిచ్చి,ఏ ఒక్క హామీని నెరవేర్చక ప్రజలను మోసాగిస్తు న్నారని ఆరోపి ంచారు. జగనన్న ప్రభుత్వంలో ఇచ్చినటువంటి చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, లాంటి పథకాల ద్వారా మహిళలకు ఎంతో లబ్ది చేకూరేదని, డ్వాక్రా సంఘాలకు క్రమం తప్పకుండా సున్నా వడ్డీ వచ్చేటటువంటి పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ సున్నా వడ్డీ లేదన్నారు. రెండేళ్లుగా మహిళలను అన్ని ప్రజలను మోసగిస్తున్నారన్నారు. రైతు నుంచి యువత వరకూ అందరికీ నిరాశే మిగిల్చిన రెండేళ్ల కూటమి పాలన అన్నారు. రైతులను అయితే నిర్లక్షణంగా మోసం చేస్తున్నా రన్నారు. పంటలకు గిట్టుబాటు ధరకల్పించడంలేదన్నారు.రెండేళ్లు అవుతున్నా ఏఒక్క పంటకూ ఇంత వరకు ఇన్ ఫుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ఎరువుల కొరత ఉంద న్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా 1.30 లక్షల శాశ్విత ఉద్యోగాలను ఏక కాలంలో ఇచ్చార న్నారు. ఆ ఉద్యోగ నియామకాలలో ఏ చిన్న ఆటంకం,ఆరోపణలు లేకుండా ఉద్యోగాల భర్తీ చేస్తే ఈ కూట మి ప్రభుత్వంలో 15 వేల డిఎస్‌సి ఉద్యోగాల నియామకాలంలో అభాసుపాలు అయ్యారన్నారు. డబ్బు లు దండుకుని పోస్టులు ఇచ్చారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నాయన్నారు. విద్యార్థులకు ఫీజు రీఎంబ ర్స్మెంట్ రాక విద్యార్థులను వేధిసు న్నారన్నారు.రూ 6 వేల కోట్ల రూపాయల బకాయిలు పెట్టి,ఇంజనీ రింగ్, ఇతర డిగ్రీలు పూర్తయిన విద్యార్థులకు కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా ఆరోగ్య శ్రీకి రూ 5 వేలు కోట్లు బకాయిలు పెట్టడంతో నెట్ వర్క్ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం సకాల ంలో అందడం లేదనారు. లాఅండ్ ఆర్డర్ నుంచి సంక్షేమం వరకు అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని, ప్రజ లకు విద్య, వైద్యం,ఉపాది, ఉద్యోగం అవకాశాలు కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వంది కాదా అని ప్రశ్నిం చారు. ఈ రెండేళ్లలో కూటమి అన్నింటిని ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. పెరిగిన కరెంట్ చార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు,గ్యాస్‌ధరలు,నిత్యావసర ధరలు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఈ రెండేళ్ల పాలనలో బతుకు బండి సాగించటమే కష్టమవూతుంటే ముగ్గరని, నలుగురుని కనమంటూ సలహాలు అన్నింటిని ప్రైవేటీకరణ చేస్తున్నదని చెప్పారు. పెరిగిన కరెంట్ చార్జీలు,పెట్రోల్,డీజిల్ ధరలు,గ్యాస్ ధరలు, నిత్యావ సర ధరలు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఈ రెండేళ్ల పాలనలో బతుకు బండి సాగించటమే కష్టమ వూతుంటే ముగ్గరని, నలుగురుని కనమంటూ సలహాలు ఇస్తూ వున్నారన్నారు. కూటమి కార్యకర్తలు సైతం ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయిన ప్రతి వర్గం చూపు వైయస్ జగనన్న పాలనే కావాలని కోరుకుంటున్నాయన్నారు.

## కాకాణి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు భారీ నిరసన ర్యాలీ




**ముత్తుకూరు, జూన్ 12, ప్రభాతవార్త** ముత్తుకూరు మండల కేంద్రంలో చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనను నిరసిస్తూ మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం సెంటర్ వరకు, చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, సర్వేపల్లి పరిశీలకులు వీరి చలపతి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, గజమాలతో స్వాగతం పలికారు. డీఎస్సీ లో జరిగిన అవకతవకలకు నిరసనగా కాకాణి గోవర్ధన్ రెడ్డి, పూజితమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, నిరుద్యోగులు, యువతతో కలిసి డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతులకు నిప్పంటించి,తగులబెట్టారు.

**మహనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైఎస్ఆర్ సీపీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహం సెంటర్ వద్ద బహిరంగ సభలో కాకాణి గోవర్ధన్ రెడ్డి**

చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలకు చేకూరిన లబ్ధి శూన్యం అని స్వయంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే మాట్లాడుకుంటున్నారన్నారు. చంద్రబాబు నాయుడు రెండేళ్ల పాలనలో ప్రజలను ఎంత ఘనంగా మోసం చేశాడో చెప్పడానికే తిరుపతిలో బహిరంగ సభను ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను తరలించారన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున, ఏడాదికి 18,000 ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఆదాయ మార్గాలు ఉంటే మీరే చెప్పండి అంటూ చేతులెత్తేశాడన్నారు. రాష్ట్రంలో సరిపడా బస్సులు లేకపోయినా, ఉచిత బస్సు ప్రయాణం అంటూ కేవలం మాటలకే పరిమితం చేశాడని,నిరుద్యోగ భృతి అని చెప్పి, నిరుద్యోగలను మోసం చేశాడని, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తానని చెప్పి కొందరికి మాత్రమే అకౌంట్ లల్లో డబ్బులు జమ చేసి, మిగిలిన వారికి మొండి చేయి చూపించాడని తెలిపారు. దాదాపు 7 లక్షల మంది రైతులకు కోత పెట్టి అన్నదాత సుఖీభవళి కార్యక్రమాన్ని పూర్తి చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి బిడ్డకూ 15,000 ఇస్తామని చెప్పి, ఒక సంవత్సరం ఎగ్గొట్టి, ప్రస్తుతం కొందరికి 6000, కొందరికి 7500, మరికొందరికి 9000 ఇచ్చి ఈ కార్యక్రమం ముగిసిందని ప్రకటిస్తున్నాడని దుయ్యపట్టారు. అధికారంలోకి రాకముందు ఆడబిడ్డ నిధిఅంటూ ఆర్భాటం చేసి, అధికారంలోకి వచ్చాక నిధులు లేవంటూ చంద్రబాబు ప్రజలను నమ్మించి, వంచించాడన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని తెలిపారు. ఎన్నికలకు ముందు బీసీలందరికీ 50 సంవత్సరాలకు పెన్షన్లు ఇస్తానని చంద్రబాబు చెప్పి విస్మరించాడని, సూపర్ సిక్స్ అన్నాడు, సూపర్ సెవెన్ అన్నాడు కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వ అనాలోచిత విధానాలకు బుద్ధి చెప్పాలనే నిర్ణయంతో,ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారుని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజలు ఇంత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు తెలియజేస్తున్నారంటేనే చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని చెప్పారు. సిఎం యాప్ కంటిన్యూయస్ మానిటరింగ్ అఫ్ అగ్రికల్చరల్ ప్రైస్ అండ్ ప్రొక్యూర్మెంట్ యాప్ ద్వారా మార్కెట్‌లో నిరంతరం ధరలను పర్యవేక్షిస్తూ, మద్దతు ధర కంటే తక్కువకు వ్యాపారులు కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తే.. వెంటనే ప్రభుత్వం మార్క్‌ఫెడ్ లేదా సివిల్ సప్లైస్ ద్వారా జోక్యం చేసుకుని పంటలను కొనుగోలు చేసేదన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా వేలాదిగా తరలివచ్చి, వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు, పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్, పంటపాలెం సర్పంచ్ ఆలపాక శీనయ్య, కట్టా సుబ్రమణ్యం, అగ్ని, బ్రహ్మానందం, గండవరం సూరి, ఎంపిపి గండవరం సుగుణ, మాజీ సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కంపేట హిందువుల స్మశాన వాటికపై కూటమి నాయకుల కన్ను



**మనుబోలు జూన్ 12 ప్రభాతవార్త :** మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో పురాతనంగా ఉన్న సుమారు రెండు ఎకరాలలో 75 సెంట్లు భూమి స్మశాన వాటిక గతంలో పంచాయితీ తీర్మానం ద్వారా కేటాయించిందని సర్వే నెంబర్ 12 లో రెండు ఎకరాల 58 సెంట్లు భూమి ఉంది ప్రస్తుతం అక్కంపేట గ్రామానికి చెందిన కూటమి నాయకులు కొంతమంది దానిలో జెసిబిలు పెట్టి పనులు చేసి వీళ్ళు సొంత ఆస్తులు లాగా చదును చేస్తున్నారని ఈవిషయాన్ని గ్రామస్తులు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈవిషయమై విచారించి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆదరణ కేంద్రానికి బియ్యం, నిత్యవసర సరుకులు వితరణ



**కావలి, జూన్ 12 ప్రభాతవార్త :** హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం, తాళ్ళపాలెం,ఆదరణ కేంద్రానికి 12కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు ఆదరణ కేంద్ర నిర్వాహకులు సుబ్బారావుకి శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్‌ఘని బాషా మాటాడుతూ వాకాని సంధ్యాశ్రీ ధాత్రి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆ పాపకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్నా అని పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ ఉపాధ్యఓఉలు విజయ్ దేవరకొండ, కోశాధికారి మారుబోయిన నాగరాజు, సలహాదారులు చెవూరు ప్రభయ్య, సయ్యద్ నౌషాద్‌అలీ, వాకాని సంధ్యాశ్రీ ధాత్రి, అమ్మమ్మ సువర్చల ఇండ్ల నాగకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రదోషకాల వృషభార్చన



**బుచ్చి జూన్ 12 ప్రభాతవార్త :** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాదలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో నందిశ్వరునికి ప్రదోషకాల వృషభార్చన అత్యంత భక్తిశ్రద్దల నడుమ ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన ఇప్పగుంట శరత్‌కుమార్‌రెడ్డి, శారదా దంపతులు ఉభయకర్తగా వ్యవహారించారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు కీలుకుప్ప శ్రీనివాసులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల పని భారం తగ్గించండి

**– బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవకు మిడతల రమేష్ వినతిపత్రం**



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** సచివాలయ ఉద్యోగులకు పని భారం తగ్గించి, నిబంధనల మేరకు పనిగంటలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నేత మిడతల రమేష్ విజ్ఞప్తిచేశారు. ఈమేరకు ఆయన బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.తమ అభ్యర్థనను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సచివాలయ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభు త్వం చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లను అందజేసి, పెండింగ్‌లో ఉన్న ఏ ఏఎస్‌లను అమలు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులను ఉద్యోగ భద్రత కొరకు వారిని మాతృ శాఖలో క్రమబద్ధీకరించేందుకు బిజెపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌కు వివరించారు. అధిక పని భారంతో మానసిక ఒత్తిడికిలోను కాకుండా చూడాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఏఈ ఎం. శ్రీధర్

**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త – వైద్యం :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు నగర పరిధిలోని పలు 33/11 కెవి సబ్‌స్టేషన్లలో నిర్వహణ, మరమ్మత్తులు, చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నందున, 2026 జూన్ 13వ తేదీ రెండవ శనివారం ఆయా ప్రాంతాల్లో నిర్ణీత సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని నెల్లూరు టౌన్ విద్యుత్ శాఖ ఏఈ (ఆపరేషన్స్) ఎం.శ్రీధర్ తెలిపారు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని కోరారు. అలాగే 33/11 కేవీ తెలుగుగంగ సబ్‌స్టేషన్, 11 కేవీ నేతాజీ నగర్ ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు, లైన్ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకువెంగలరావు నగర్ ఏ బ్లాక్, బి బ్లాక్, సి బ్లాక్, ఎన్ బి టి కాలనీ, వైటి నాయుడు స్ట్రీట్ పరిసర ప్రాంతాలు, 33/11 కేవీ ఎం.జి. నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో వున్న నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు సుజాతమ్మ కాలనీ, జీవీఆర్ స్ట్రీట్, లక్ష్మినరసింహపురం, లేక్‌వ్యూ కాలనీ, ఆదర్శ నగర్, పొదలకూరు రోడ్ సర్కిల్, అంబేద్కర్ నగర్, బషీర్ నగర్, కలెక్టర్ బంగ్లా, జడ్పీ కార్యాలయం, ప్రశాంతి నగర్, భారత్ షహీద్ దర్గా, బ్రాహ్మణదపురం, నీలగిరి సంగం, బెజవాడ ఓబుల్ రెడ్డి నగర్, కొండాయపాలెం గేట్, కేవీఆర్ పెట్రోల్ బంక్, బత్వాడిపాలెం తదితర ప్రాంతాలు, 33/11 కేవీ పడారుపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల పనుల కారణంగా శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పడారుపల్లి, చలపతి నగర్, సుందరయ్య కాలనీ, బాబు జగ్జీవన్‌రామ్ కాలనీ, కళ్యాణి నగర్, సప్తగిరి కాలనీ, పాత వేదాయపాలెం, మినీ బైపాస్ రోడ్డు, ఆర్‌టీవో కార్యాలయం పరిసర ప్రాంతాలు, బీవీ నగర్ పరిసర ప్రాంతాలోనూ విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అలాగే 33/11 కేవీ బీవీ నగర్ (మాగుంట లేఅవుట్) సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ కొండాయపాలెం ఫీడర్ చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా శనివారం ఉదయం 8:00 గంటల నుండి 11:00 గంటల వరకు వనంతోపు, వనంతోపు పరిసర ప్రాంతాలు, వాత్సల్య స్కూల్ ప్రాంతం, మినీ బైపాస్ రోడ్డు, పరిసర ప్రాంతాల్లో, 11 కేవీ లెక్చరర్స్ కాలనీ ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా శనివారం ఉదయం 9:00 గంటల నుండి 10:30 గంటల వరకు మాగుంట లేఅవుట్, డీమార్ట్ రోడ్డు, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వెనుక ప్రాంతాలు, పరిసర ప్రాంతాలు, 33/11 కేవీ ఏకే నగర్, ఆటో నగర్ సబ్‌స్టేషన్లు, ఏకే నగర్ సబ్‌స్టేషన్‌లోని 11 కేవీ నిప్పో ఫీడర్, ఆటో నగర్ సబ్‌స్టేషన్‌లోని 11 కేవీ వెంకటరెడ్డి నగర్ ఫీడర్‌లలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 7:30 గంటల నుండి 11:00గంటల వరకు గాయత్రి నగర్, రిత్విక్ ఎన్‌క్లేవ్, సావిత్రి నగర్,వేదాయపాలెం, వెంకటరెడ్డి నగర్, సీఎం నగర్, చైతన్యపురి కాలనీ, పరిసర ప్రాంతాలు, 33/11 కేవీ రైతు బజార్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు తడికల బజార్, ముకుందపురం, విజయగోపాలపురం ఇండస్ట్రియల్ ఏరియా, ఆర్ ఎస్ఆర్ స్కూల్ పరిసర ప్రాంతాలు, వీవర్స్ కాలనీ, బోడిగాడి తోట, శెట్టిగుంట రోడ్డు, లక్ష్మిపురం, వెంగమాంబ స్ట్రీట్ తదితర ప్రాంతాలు, 33/11 కేవీ హరనాథపురం సబ్‌స్టేషన్. పరిధిలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పినాకిని అవెన్యూ, చిల్డ్రన్స్ పార్క్, అయోధ్య నగర్, మినీ బైపాస్, మధురానగర్, హరనాథపురం, పార్థసారథి నగర్, యూకో నగర్, అపోలో హాస్పిటల్ పరిసర ప్రాంతాలు, 33/11 కేవీ రామ్మూర్తి నగర్ సబ్‌స్టేషన్లోను నిర్వహణపనుల కారణంగాశనివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు రామ్మూర్తి నగర్, జేమ్స్ గార్డెన్, వెంకటరామాపురం, ఆత్మకూరు బస్ స్టాండ్, పూలే బొమ్మ మెయిన్ రోడ్, రామలింగాపురం, బాలాజీ నగర్, అదిత్యానగర్, గుర్రాలమడుగు సంగం పరిసర ప్రాంతాలు, 33/11 కేవీ రంగనాధం సబ్‌స్టేషన్ మరమ్మత్తుల పనుల కారణంగా ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు రంగనాయకుల పేట,ఉప్పర పాలెం, యాదవ వీధి, ఇసుక డొంక, రైల్వే ఫీడర్స్ రోడ్డు, కపాడి పాలెం, పెద్దతోట, సంత పేట, పరిసర ప్రాంతాలు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.అందువల్ల వినియోగదారులువిద్యుత్ అంతరాయం సమయాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రులు, నీటి సరఫరా సంస్థలు, ఇతర అత్యవసర సేవల విభాగాలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం



**వింజమూరు, జూన్ 12, ప్రభాతవార్త :** వింజ మూరు మండలంలోని ఊటుకూరు గ్రామ ముఖ ద్వారం ఆర్చికి సమీపంలోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమై నట్లు వింజమూరు ఎస్సై మాదాల ఉమామ హే శ్వరరావు తెలిపారు. మృతుడి వయసు సుమారు 65 నుంచి 75 సంవత్సరాల మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు.స్థానికుల సమాచారం మేరకు శుక్రవారం ఉదయం ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా మృతదేహం పూర్తిగా ఎండిపోయి కొన్ని చోట్ల పురుగులు పట్టి కుళ్ళిపోయిన స్థితిలో ఉంది. మృతుడుచనిపోయి సుమారు 45 రోజులు అవుతుందని పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలంలో ఒక జత చెప్పులు, దుప్పటి, కండువా లభ్యమయ్యాయి. మృతుడు తెలుపు రంగు పంచె, లేత రంగు చొక్కా ధరించి ఉన్నట్లు సమాచారం. వ్యక్తిని గుర్తించిన వారు, లేదా అతని బంధువులు, తెలిసిన వారు ఎవరైనా ఉంటే వెంటనే వింజమూరు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై మాదాల ఉమామహేశ్వరరావు కోరారు. సంప్రదించవలసిన నెంబర్: 9440796375 ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మృతికి గల కారణాలు వెల్లడవుతాయని ఎస్సై తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

## నేడు మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బిట్రగుంట జూన్ 12 ప్రభాతవార్త** బోగోలు మండల పరిధిలో ఉన్న చెంచులక్ష్మి పురం, జెపి గూడూరు, ముం గమూరు, వడ్డీ పాలెం సబ్ స్టేషన్ ల పరిధిలో సబ్ స్టేషన్ మెయింటెన్స్ , లైన్ ల కింద ఉన్న చెట్టు కొమ్మలను తొలగించుటకు ఈనెల 13వ తేదీన 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంత రాయము కలగనున్నదని ట్రాన్స్కొ ఏఈ జడరాయ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నేడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం అవార్డు ప్రదానం

**నెల్లూరు, క్రైం జూన్ 12, ప్రభాతవార్త –:** ప్రముఖ నేపథ్య గాయకులు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకుని 'చేతన్య సంగీత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో శనివారం నెల్లూరులోని టౌన్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చేతన కార్యదర్శి వై. శేష గిరీశం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకలు సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతాయని, తొలుత టి. శైలజ, ఎ. మనోహర్ (ఒంగోలు) వారిచే బాలూ సినీ చిత్ర గీతావళి కార్యక్రమం నిర్వహించనున్నారు. మిథునం చిత్ర సంగీత దర్శకులు వి.యస్.వి. రమణమూర్తి (స్వర వీణాపాణి)కి సంగీత స్వర ప్రవీణ బిరుదుతో పాటు బాలు అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ వేడుకల్లో ప్రముఖ సినీ నటులు శుభలేఖ సుధాకర్, ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్.పి. శైలజ పాల్గొననున్నారు. సభా నిర్వహణను విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ యం. సుబ్రహ్మణ్యం పర్యవేక్షించనున్నారు. ఈ కార్యక్రమానికి సంగీత ప్రియులందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు తెలిపారు.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై విజయోత్సవ సంబరాలు



**వింజమూరు, జూన్ 12, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వింజమూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకన్నారు. స్థానిక అన్న క్యాంటీన్ ప్రాంగణంలో తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులు ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంను విధ్వంసం నుండి వికాసం వైపు కూటమి పాలన నడిపించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అదుపుతప్పిన వ్యవస్థలను గాడిన పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని కొనియాడారు. రెండేళ్ల కూటమి పాలనలో సంక్షేమం సూపర్ హిట్‌గాఅభివృద్ధి మెగా హిట్ అయిందన్నారు. అన్నిటిని మించి రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని సంపాదించడంలో కూటమి పాలన సాధించిన విజయం అద్వితీయం అని తెలిపారు. కూటమి పాలన అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని స్పష్టం చేశారు. ప్రజల్లో నమ్మకం పెంచిన పాలన ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారన్న నమ్మకం మాట ఇస్తే చేస్తారని భరోసా సమస్యలు వస్తే సమర్థవంతంగా పరిష్కరిస్తారని విశ్వాసం, ఆపద వస్తే ఆదుకుంటారని ధైర్యం శాంతి భద్రతలు పటిష్టంగా ఉంటాయని నమ్మకం భవిష్యత్తుకు భరోసా ఇస్తారని ఆశ ఇవన్నీ కూటమి పాలనకు నిదర్శనం. ప్రతిక్షణం ప్రజల కోసం ప్రతి నిర్ణయం అభివృద్ధి కోసమేఅని నర్సారెడ్డి పేర్కొన్నారు. అలాగే ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై నియోజకవర్గ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గడచిన రెండేళ్లలో కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి అంటే ఇదేనని నిరూపించారని కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పథకాలు, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. నేడు రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్యమండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మాజీ సొసైటీ ఛైర్మన్ జూపల్లి రాజారావు సొసైటీ డైరెక్టర్ కోదూరు నాగిరెడ్డి నాయకులు ఎంఎస్ నాయుడు, పి.మల్యాద్రి, దొరస్వామి నాయుడు, గురజాల వాసు నాయుడు, ఆంచూరి శ్రీనివాసులు, ఎల్లాల రమణారెడ్డి, దిద్దుగుంట శ్రీనివాసరెడ్డి, కటకం ప్రసన్నకుమార్, వై శ్రీనివాసులు నాయుడు, భోజనపు ఆనంద్ మహేష్, ఆరికొండ శ్రీనివాసులు, ఎరుకల నాయుడు, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

## చిట్టెటిమిట్ట ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం



**వింజమూరు, జూన్ 12, ప్రభాతవార్త :** వింజమూరు గ్రామపంచాయతీ పరిధిలోని చిట్టెటిమిట్ట ఎస్సీ కాలనీలో తాగునీటి మోటార్ మరమ్మతుకు గురికావడంతో గత రెండు రోజులుగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని కాలనీవాసులు మండల పరిషత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీఓ కే రామారావుఅదే రోజు మెకానిక్‌ను పిలిపించి యుద్ధప్రాతిపదికన మోటార్‌కు మరమ్మతులు చేయించారు. మోటార్ రిపేర్ పూర్తయిన వెంటనే కాలనీలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి మోటార్ రిపేర్ చేయించిన ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి డిప్యూటీ ఎంపీడీఓ కే రామారావు లకు చిట్టెటిమిట్ట ఎస్సీ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి ఉన్న ఈ సమయంలో అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడం పట్ల సంతోషంగా ఉంది అని కాలనీవాసులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ కార్యాలయం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఏ సమస్య ఉన్నా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీఓ సూచించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

## ఏఎస్‌పేట తహసిల్దార్‌ను సన్మానించిన జనసేన నాయకులు



**అనుమసముద్రంపేట ,జూన్12,ప్రభాతవార్త:** ఏఎస్ పేట మండల నూతన తహసిల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డి.శాంతిస్వరూప్‌ను జనసేన పార్టీ నాయకులు సయ్యద్ అక్బర్‌బాషా ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని పలు ప్రజా సమస్యలను జనసేన నాయకులు తహసిల్దార్ దృష్టికి తెచ్చారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తహసిల్దార్ శాంతిస్వరూప్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ రఫి, పెద్దబ్బీపురం నాయకుడు నవీన్, యవడల్లి నాయకుడు ఉప్పుగల శ్రీనివాసులు,నజీర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముందున్న లారీని ఢీకొన్న బైక్



**దగదర్తి, జూన్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉలవపాల్ల జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నెల్లూరు నుంచి కావలి వైపు వెళ్తున్న లారీని వెనుక నుంచి వేగంగా వస్తున్న బైక్ అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న షేక్ సుభాని, రఫీలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న దగదర్తి పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్‌లో కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు.

## వేగవంతమైన దగదర్తి విమానాశ్రయ భూసేకరణ

**– 62 ఎకరాలకు నష్టపరిహారం జమ – తహసీల్దార్ లాజరస్**

**దగదర్తి, జూన్ 12, ప్రభాతవార్త :** దగదర్తి విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు తహసీల్దార్ లాజరస్ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ విమానాశ్రయం కోసం మొత్తం 1,380 ఎకరాల భూమిని సేకరిస్తున్నామని, ఇందులో 618 ఎకరాలకు ఇప్పటికి నష్టపరిహారం చెల్లించినట్లు వెల్లడించారు. మిగిలిన సుమారు 700 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు. కావలి ఆర్డీవో పలుమార్లు విచారణ నిర్వహించి నిజమైన లబ్దిదారులను గుర్తించిన అనంతరం పరిహారం చెల్లింపులు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఎకరాకు రూ.13లక్షల చొప్పున 26 మంది లబ్దిదారులకు చెందిన 62 ఎకరాల భూమికి నష్టపరిహారం వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే మరో 40 ఎకరాలకు సంబంధించిన పరిహారాన్ని త్వరలో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా 328 ఎకరాల భూమికిసంబంధించిన సుమారు 70 మంది లబ్దిదారులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఆర్డీవోకు నివేదికలు పంపినట్లు వెల్లడించారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న భూముల అంశంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుది నిర్ణయం తీసుకుని తదుపరి చర్యలు చేపడతామని తహసీల్దార్ లాజరస్ తెలిపారు.

## సీఎం సభకు వెళ్లిన బస్సులు

**– అవస్థలు పడిన ప్రయాణికులు**



**కోట,జూన్ 12 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి జిల్లా దామినేడులో శుక్రవారం జరిగిన బహిరంగ సభకు వాకాడు డిపో నుంచి బస్సులు వెళ్లడంతో కోట ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి నాయకులు సీఎం చంద్రబాబు సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ప్రాంతం నుంచి కార్యకర్తలు బస్సుల్లో తరలించారు. దీంతో సమయానికి బస్టాండుకు బస్సులు రాకపోవడంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఆలస్యంగా వచ్చిన కొన్ని బస్సుల్లోకి ఎక్కేందుకు ప్రయాణికులు ఎగబడ్డారు. ఇదే తరహాలో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోకి ప్రయాణికులు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే విషయమై వాకాడు డిపో మేనేజర్ కరిముల్నీసాను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, సీఎం సభకు వాకాడు డిపో నుంచి 10 బస్సులను పంపించినట్లు తెలిపారు.

## బిసి హాస్టల్ వార్డెన్లుగా సచివాలయ సిబ్బంది

**– ఖాళీ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు జారీ**

**కోట, జూన్ 12 ప్రభాతవార్త :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన వేళ సంక్షేమ వసతిగృహాల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇన్‌చార్జిల పర్యవేక్షణలో ఉన్న హాస్టళ్ల నిర్వహణ బాధ్యతను సచివాలయ సిబ్బందికి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇంతకాలం పర్యవేక్షణ కరువై సమస్యలకు నిలయంగా మారిన సంక్షేమ వసతిగృహాలు చక్కబడే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. జిల్లాలోని పలు హాస్టళ్లు ఇన్‌చార్జిల పర్యవేక్షణలో ఉన్నాయి. దూరప్రాంతంలోని వసతిగృహాల అధికారులకు ఇన్‌చార్జి బాధ్యత అప్పగించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ తాజా నిర్ణయంతో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగవడంతో పాటు మెనూ అమలయ్యే అవకాశం ఉంటుంది. జిల్లా బిసి సంక్షేమ శాఖ పరిధిలో 56 వసతిగృహాలు ఉన్నాయి. అందులో బాలికల వసతిగృహాలు 15 ఉండగా, 41 బాలుర సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి. ఇందులో 18 హాస్టళ్లకు ఇన్‌చార్జి వార్డెన్లు ఉన్నారు. హాస్టళ్ల పర్యవేక్షణ లోపంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టుల్లో సచివాలయ ఉద్యోగులను నియమించుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా బిసి సంక్షేమాధికారిణి వెంకటలక్ష్మి 'ప్రభాతవార్త'కు తెలిపారు. ఆ మేరకు పదిమంది సచివాలయ సిబ్బంది వార్డెన్లుగా వచ్చేందుకు దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. అయితే వారు ఇంకా రిపోర్టు చేయలేదని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల.. ప్రవేశాల కళ

**కోట, జూన్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ అమలు చేసిన బడి పిలుస్తోంది కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. అధికారులు, ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో ఊరూరా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి బడిఈడు పిల్లలు, బడి మానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేశారు. అంగన్‌వాడీల్లో ఉన్న పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించేందుకు ఐసిడిఎస్, విద్యాశాఖ సమన్వయంతో పనిచేశారు. కోట మండలంలో 345 మంది పిల్లలను 1వ తరగతిలో చేర్పించినట్లు ఎంఇఓ–1 శిరీష, ఎంఇఓ–2 మస్తానయ్య తెలిపారు. ఆ మేరకు పాఠశాలల పునఃప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు పంపిణీ



**బిట్రగుంట జూన్ 12 ప్రభాతవార్త :** భోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను కావలి ఏఎంసి డైరెక్టర్ మరియు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుదీర్ బాబు బాలికలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బిట్రగుంటకు రైల్వే రైల్వే పరంగా న్యాయం చేయండిరైల్వే అభివృద్ధి కమిటీ నేత షేక్ నూరుద్దీన్ వినతి



**బిట్రగుంట జూన్ 12 ప్రభాతవార్త :** దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ శుక్రవారం మొదటిసారిగా బిట్రగుంట పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగత పలికారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ మరియు ఆరోగ్యరాజ్, బత్తుల రవిచంద్ర, వేణుగోపాల్ రాజారత్నం, మెతుకు రాజేశ్వరి, జహీర్ శశి కుమార్ తదితరులు కలిసి ఘనంగా పూలమాల, శాలువాలతో బిట్రగుంట లోకో షెడ్ చిత్రపటాన్ని దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ., బిట్రగుంటలో ఇంటర్సిటీ, జనశతాబ్ది తిరుమల ఎక్స్‌ప్రెస్ లకు స్టాపింగ్ ఇవ్వాలి అని జనరల్ మేనేజర్ కు తెలియజేయడం జరిగింది. అలాగే బిట్రగుంటలో ఉన్నటువంటి విశాలమైన రైల్వే స్థలాన్ని ఉపయోగించుకుని రైల్వేపరంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అలాగే రైలు పెట్టెల కోచింగ్ పొజిషన్ ఇండికేటర్స్ ను ఏర్పాటు చేయాలని, చెన్నై నుండి నెల్లూరు వరకు అలాగే రేణిగుంట నుండి గూడూరు అలాగే విజయవాడ ఒంగోలు మధ్య తిరిగే మెమో రెళ్లను బిట్రగుంట వరకు పొడిగించాలని కోరారు. జీఎం అందుకు సానుకూలంగా స్పందించిన దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ బిట్రగుంటకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ మరియు బిట్రగుంట అభివృద్ధి కమిటీ సభ్యులు అహ్మద్ బాషా నవీద్ నవీన్ శశి కుమార్ సాయి ప్రదీప్ రాజారత్నం సుధా బత్తుల రవిచంద్ర బోగిరి ఆమోస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



**బిట్రగుంట జూన్ 12 ప్రభాతవార్త :** బోగోలు మండల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు జాబితా సవరణ పై మండల తాసిల్దార్ శ్రీనివాసుల రెడ్డి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ను వారికి వివరించారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మినహా అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఎల్వోలతో బీఎల్ఏల సమన్వయం ఓటర్ల జాబితా పారదర్శకతకు సహకరించాలి



**కొడవలూరు, జూన్ 12 ప్రభాతవార్త:** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), వివిధ రాజకీయ పార్టీల నాయకులతో తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఎల్ఏలు బీఎల్వోలతో సమన్వయంతో పనిచేస్తూ ఓటర్ల జాబితా ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సహకరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు తదితర అంశాలపై వివరించి, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పుల్లేకుండా ఉండేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. కొడవలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్వోలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పార్టీలకు సమన్యాయం కల్పించాలి: నాపా వెంకటేశ్వర్లు నాయుడు



**కొడవలూరు, జూన్ 12 ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు కొడవలూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాపా వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలకు బీఎల్వోలు సమన్వయంతో సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు,మార్పులు,తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని తహశీల్దార్కు సూచించినట్లు తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, నిర్దిష్టంగా ఉండేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పరస్పర సహకారంతో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, సమన్వయం కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్ఏలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై క్షేత్రస్థాయిలో కసరత్తు తహశీల్దార్ లక్ష్మీ ప్రసన్న



**విడవలూరు, జూన్ 12ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలకు తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, ఈనెల 16 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు బీఎల్వోలు ఇంటింటి పరిశీలన చేపట్టి, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.కొత్తగా అర్హత పొందిన వారి పేర్ల నమోదుతో పాటు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం స్వీకరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పత్రాలను బీఎల్వోలకు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణలత, ఆర్ఐ అబ్దుల్ సలాం, ఏఎస్వో శ్రీనివాసులు, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ మల్లి రెవెన్యూ సిబ్బంది, బీఎల్వోలు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

### - టిడిపి నాయకుడు జలీల్ అహ్మద్



**కోట, జూన్ 12 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను, ఆశలను నెరవేరుస్తోందని జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. రెండేళ్ల పాలనపై తిరుపతి జిల్లా దామినేడులో జరిగిన బహిరంగ సభకు కోట మండలం నుంచి శుక్రవారం క్లస్టర్ల వారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కోటలో జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఐదుకోట్ల మంది ప్రజలు అపారనమ్మకంతో ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి సరిగ్గా రెండేళ్లవుతోందని చెప్పారు. గత ప్రభుత్వం సవాళ్లు, సంక్షోభాలు, సమస్యలు వదిలి వెళితే అన్నింటినీ అధిగమిస్తూ సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్నారని తెలిపారు. అధికారాన్ని బాధ్యతగా, పాలకులంటే సేవకులుగా భావిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు ముందుకు పోతున్నారని తెలిపారు. రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా సహకరిస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 95 శాతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో కోట మండలం నుంచి చిల్లకూరు దశరథరామిరెడ్డి, పలగాటి భాస్కర్‌రెడ్డి, నెల్లూరు మోహన్‌రెడ్డి, మధుయాదవ్, చెంగల్‌రావు, చల్లా సురేష్, చాపల శ్రీనివాసులు, కోటేశ్వరరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, రఘురామ్, షంషుద్దీన్, దారా సురేష్, సుహాసిని, తదితర నాయకులు తరలి వెళ్లారు.

## బుచ్చిలో ఇక నుండి డ్రోన్‌తో నిఘా : సిఐ



**బుచ్చి జూన్ 12 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలో ఇకపై డ్రోన్ కెమెరా సహాయంతో అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకుంటామని సిఐ శ్రీనివాసరావు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణం పెద్దూరు జగనన్న కాలనీలో గురువారం తనిఖీలు చేపట్టారు. ప్రతి ఇంటిని జల్లెడ పట్టి అనుమానిత వ్యక్తులపై ఆరా తీశారు. నేర నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు తమ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరా లేదని జిల్లా ఎస్‌పి సహకారంతో డ్రోన్ కెమెరా అందించారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎస్ఐ సంతోష్‌రెడ్డి ఉన్నారు.

## నెల్లూరు నగరాన్ని ప్రీ పోస్టర్స్ సిటిగా చేయాలి



**నెల్లూరు కార్పోరేషన్, జూన్ 12 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ శుక్రవారం తనచాంబర్‌లో ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రింటర్స్ దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా దుతూ నగరమంతా సుందరంగా ఉండేందుకు అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ విధి విధానాలలో భాగంగా నెల్లూరు నగరం అత్యంత సుందరంగా ఉండేందుకు గానూ నెల్లూరు నగరాన్ని ప్రీ పోస్టర్స్ సిటిగా డిక్లేర్ చేశారని తెలిపారు. ఇందుకు గానూ కౌన్సిల్ సమావేశంలో రిసల్వేషన్ అమోదం కూడా పొంది ఉన్నారని ప్రకటించారు. ఈ విషయంలో పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పలుమార్లు పత్రికా ముఖంగా మీడియా సమావేశం నిర్వహించి తెలిపినట్లు కమిషనర్ తెలిపారు. సెంట్రల్ డివైడర్లు వద్ద పోస్టర్లను అతికించి నగరం యొక్క సుందరీకరణను దెబ్బతీస్తున్నారని వాల్‌పోస్టర్లను ప్రింట్ చేయడం , అతికించడం ద్వారా వాటిని తొలగించుటకు కార్పోరేషన్ సిబ్బంది ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కావున ప్రింటర్స్ అసోసియేషన్ దుకాణాదారులు అండర్ టేకింగ్ ఇచ్చి కూడా పోస్టర్స్ ప్రింట్ చేసిన వారి పైన కార్పోరేషన్ యాక్ట్ ప్రకారం తదుపరి చర్యలు తీసుకొవాల్సిందిగా టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ రఘునాథరావు ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో సిటి ప్లానర్ రఘునాథరావు, ప్లానింగ్ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రవీణ్, ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బోడిగాడితోట పార్కులను సందర్శించిన మేనేజింగ్ డైరెక్టర్

### ఎంకెవి.శ్రీనివాసులు



**నెల్లూరు కార్పోరేషన్, జూన్ 12 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పర్యాటక వినోద సదుపాయాల అభివృద్ధి అవకాశాలను పరిశీలించే క్రమంలో ఏపి గ్రీన్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకెవి.శ్రీని వాసులు, మున్సిపల్ కార్పోరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ నరసింహారావు, ఈఈ అనీల్‌కుమార్,అసిస్టెంట్ ఇంజనీర్లతో కలసి చిల్డ్రన్స్ పార్కు,బోడిగాడితోట పార్కులను శుక్రవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా రెండుపార్కుల్లో వాటర్ స్పోర్ట్స్ అమ్యూజ్‌మెంటు కార్యకలాపాలు, జిప్‌లైనర్ ఏర్పాటు వంటి వినోదసౌకర్యాల అభివృద్ధికి ఉన్న అవకాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మైపాడు రోడ్డు డివైడర్లలో ఇటీవల ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను పరిశీలించి మొక్కలు నిర్వహణ, సంరక్షణ మరియు నీటి వినియోగాన్ని మరింత సమర్ధవంతంగా చేపట్టేలా తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్కిటెక్ట్ సత్యనారాయణ, హార్టికల్చర్ అధికారి సాయి నరసింహ, నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ వర్క్ ఇన్స్‌పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్‌డిఆర్ వర్కుల్లో టిడిపి భారీ అవినీతి



**మనుబోలు జూన్ 12 ప్రభాతవార్త :** ఎఫ్‌డిఆర్ వర్కులలో టిడిపి భారీ అవినితికి పాల్పడిందని నెల్లూరు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆయన శుక్రవారం అక్కంపేట గ్రామంలో ఎఫ్‌డిఆర్ కింద చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వరుసగా వచ్చిన రెండు తుఫానులతో దెబ్బతిన్న చెరువు కట్టలు పనులకు నెల్లూరు సెంట్రల్ డివిజన్ కింద 115 కోట్లు మంజూరు చేసిందన్నారు. వీటిని టెండర్ పిలవకుండా టిడిపి నాయకులకు కట్టపెట్టేందుకు నామినేషన్ పద్దతిలో పనులను టిడిపినాయకులకు ఇస్తున్నారన్నారు. ఉపాధీహామి కింద చేసే పనులు కూడా లక్షల ఖర్చు చేసి మిషన్లు పెట్టి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అక్కంపేట చెరువులో పనులు చేయడం వల్ల చెరువు రివిట్మెంట్ దెబ్బతిని పోయిందన్నారు. స్వయంగా చంద్రబాబునాయుడు పరిశీలించి నిదులు మంజూరు చేశారన్నారు.కాని బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఆగిపోయాయన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ప్రాజక్టు కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. పనులు టెండర్ పద్దతిలో కేటాయిస్తే నాణ్యతగా చేస్తానన్నారు. ఇలా అవినీతికి పాలుపడితే ఖచ్చితంగా అడ్డుపడతామన్నారు. ఈకార్యక్రమంలో అంబటి శ్రీనివాసులురెడ్డి, రామకృష్ణారెడ్డి, బళ్ళాహరి,సర్వేపల్లి నియోజకర్గం అంసెబ్లీ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్, నెల్లూరు సిటి కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుధీర్,మల్లికార్జునరెడ్డి రైతులు పాల్గోన్నారు.

## ఎస్‌కేఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా

## డాక్టర్ కె. రాంప్రసాద్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త** స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ కె. రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రిన్సిపాల్‌గా తన విధులు ప్రారంభించారు. గతంలో కోవూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్యశాస్త్ర అధ్యాపకుడిగా, వైస్ ప్రిన్సి పాల్‌గా పనిచేసి పదోన్నతి పొంది కమిషనర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు ప్రస్తుత ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివప్రసాద్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌కు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ప్రిన్సిపాల్ డా. కె. రాంప్రసాద్ మాట్లాడుతూ కళాశాల పూర్వ వైభవానికి అన్ని విధాలుగా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

### - డయల్ యువర్ యస్‌పి సంపర్క్ కార్యక్రమం నిర్వహణ



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త - క్రైమ్:** జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అడిషనల్ యస్.పి. సిహెచ్ సౌజన్య డయల్ యువర్ యస్‌పి సంపర్క్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హల్లో శుక్రవారం నిర్వహించారు. ప్రతి శుక్రవారం జరిగే ఈ కార్యక్రమం ద్వారా సిబ్బంది నేరుగా ఫోన్ ద్వారా తమ సమస్యలను ఎస్పీకి తెలియజేసే అవకాశం కల్పించబడింది. ఈ కార్యక్రమంలో పది మంది పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. అడిషనల్ యస్‌పి బదిలీలు, సెలవులు, మెడికల్ బిల్లులు, సస్పెన్షన్ రివోక్ అభ్యర్థనలు తదితర పరిపాలనా అంశాలపై స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ చంద్రమౌళి, డీపీవో విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## కృష్ణచైతన్య డిగ్రీ(అటానమస్) కళాశాల సెమిష్టర్ ఫలితాల విడుదల





**నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల(అటానమస్) డిగ్రీ ద్వితీయ సెమిష్టర్ ఫలితాలను విక్రమసింహపురి యూనివర్శిటీ వైఎస్ ఛాన్సిలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు విడుదల చేశారు.అత్యుత్తమ ఫలితాలుసాధించిన విద్యార్థులను ఆయన ఈ సందర్భంగాఅభినందించారు.బిఎస్సీ అప్లాయ్ మాక్స్‌లో పి.నిహారిక, షేక్ .సమీరాలు 9.97, ఏ.వెంకట రత్న, జి.వి సాయి హర్షిత, 9.96, బిబిఏలో డి.అశ్విత 9.97, టి.సాయి సౌజన్య 9.62, కే.భానుప్రకాష్ 9.61,ఆర్.ఆకాష్9.57లతో ప్రథమస్థానంలో నిలిచారు. అలాగే బికాం విభాగంలో జి.హిందూ9.88, ఏ.లక్ష్మీ ప్రసన్న 9.85, ఏ.జోషిక, ఎం.సాయి మేఘనాలు 9.80 లు సాధించారు. బిఎస్సీ కంప్యూటర్‌సైన్స్‌లో ఈ.లహరి 9.85,వి.హేమలత9.78, పి.నాగ హర్షిత 9.72, బిఎస్సీ ఆర్టిఫీజియల్ ఇంటెలిజెన్స్‌లో కే.గిరిజ 9.83, సిహెచ్.దీప్తి, షేక్.షాహెరా 9.82, జి.పూజ9.81, బిసిఏ,ఎంసిఏ డ్యూయల్ డిగ్రీ లో జి.యోహాన 9.82, వి.తన్మయి 9.79, డి.జగన్9.77, బిసిఏ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో జి.దివ్యా9.96,ఎం.స్రవంతి, ఎం.హర్షిత,వి.హర్షితలు 9.95, యూ డి.షరియా, ఎస్‌డి సమీయ 9.94, బిసిఏ డేటా సైన్స్‌లో టి.శ్రీజ 9.79, టి.శ్రావణి9.70, శ్రీవాణి9.67, బిసిఏ కంప్యూటర్స్‌లో షేక్.సుమయ9.36, సిహెచ్‌ప్రసన్నకుమారి 9.31, బి.లక్ష్మీ 9.27 లు సాధించి యూనివర్శిటీ టాపర్లుగా నిలిచారు. ఈ స ందర్భంగా శుక్రవారం స్థానిక కళాశాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి. కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి రాణా ప్రమోద్ రెడ్డిలు ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ విద్యార్థులు అన్నీ గ్రూపుల్లో , అన్నీ విభాగాల్లో టాపర్లుగా నిలువటం సంతోషంగా ఉందన్నారు. ఇంగ్లీషులో 43మంది, కంప్యూటర్ సైన్స్‌లో 97మంది, అకౌంట్స్‌లో 30మంది, మ్యాక్స్‌లో 46మంది, నూటికి నూరుశాతం మార్కులు సాధించటం జరిగిందన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యతోపాటూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు వంటి వాటిల్లో కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి వి.స్రవంతి, డీన్ బి.సుధారాణి, రామాంజనేయులు రెడ్డి, డీన్ .టి. జ్యోతి, ప్రిన్సిపాల్ ఎస్.నాగయ్య, రఘురాం, వైస్.ప్రిన్సిపాల్ రమణయ్య, సుధాకర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల మార్కెట్‌లో పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు

### - కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 12, ప్రభాతవార్త - అగ్రికల్చర్ :** పండ్ల మార్కెట్‌ను అభివృద్ధి పరిచేందుకు, శక్తి వంచన లేకుండా ప్రతినిత్యం కృషి చేస్తున్నానని ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పండ్ల మార్కెట్ అభివృద్ధి పనులలో భాగంగా మొదటి గేటు వద్ద మిగిలి ఉన్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సహకారంతో పండ్ల మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. మార్కెట్ అభివృద్ధికి 2 కోట్ల 91 లక్షలు నిధులు మంజూరు కాగా, 90 శాతం పనులు పూర్తయి గతంలో మార్కెట్‌ను ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అందులో మిగిలి ఉన్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ప్రారంభించామన్నారు. తాను ఎఎంసి చైర్మన్‌గా పదవి చేపట్టాక రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తూ ముందుకు నడిపిస్తున్నారని, వారి ఆశీర్వాదంతోనే పండ్ల మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డికి, వారి సోదరులు గిరిధర్ రెడ్డికి, ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. మార్కెటింగ్ శాఖ ఉన్నత శ్రేణి కార్యదర్శి యం. శ్రీనివాసులు కూడా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి వారి సోదరులు గిరిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్లు ముక్కం సాయి లక్ష్మణ్, రాముడు, ఏసీ మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజీజ్, మహేష్, హాజీ పండ్ల వ్యాపారస్తులు డీఈఈ, ఏఈ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను సూపర్ ఫ్లాప్ చేసిన కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ - గూడూరులో వెన్నుపోటుకు రెండేళ్ల నిరసన ర్యాలీ




**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగ మురళీధర్, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసనర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎస్ఈసి సభ్యులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలు, మోసపూరిత మాటలు చెప్పి గద్దెనెక్కి నేటికి రెండేళ్లు పూర్తయ్యాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు ఎన్నికకు ముందు ప్రజలకు ఇచ్చిన బాండ్లు కేవలం చలి కాచుకోవడానికి తప్ప దేనికీ పనికిరావు కూటమి ప్రభుత్వం చేసిన మోసం ప్రజలకు ఇప్పుడు పూర్తిగా అర్ధమైంది సాధారణంగా చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో ఎంతటి అసంతృప్తి, నిరసన ఉందో చెప్పడానికి మహిళలు సైతం స్వచ్ఛందంగా తరలివచ్చి చంద్రబాబు పాలనపై తమ అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైంది కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇలా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది ఎన్నికలకు ముందు పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రిస్తామని చెప్పిన చంద్రబాబు ఈరోజు రాష్ట్రాన్ని దేశంలోనే అత్యధిక పెట్రోల్, డీజిల్ ధరలు ఉన్న రాష్ట్రంగా మార్చారు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలలో ఆంధ్ర రాష్ట్రం భారతదేశంలోనే మొదట స్థానంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయని పక్షంలో ప్రజలే వీటన్నిటికీ సాక్ష్యంగా వహించి ఆ ప్రభుత్వాన్ని మరల ఎన్నుకోవడం జరగదని చెప్పేసి ఈ కార్యక్రమం ద్వారా తెలియజేస్తున్నానన్నారు. ఆడబిడ్డ ఆడబిడ్డ నీధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్ల పైబడిన బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు పెన్షన్, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్, జాబ్ క్యాలెండర్ వంటి కీలక హామీలు ఇప్పటికీ చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని చంద్రబాబు ప్రభుత్వం చేసిన మోసాలు ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు రాష్ట్రవ్యాప్తంగా జనపరుబాట కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో ద్వారా తెలియజేశారు. డీఎస్సీ అనేది లక్షలాది మంది నిరుద్యోగ యువత ఆశ పరీక్ష రాసిన తర్వాత పిలిచి మరి సర్టిఫికెట్లు వెరిఫై చేసి వారికి ఉద్యోగాలు ఇవ్వలేదు 1:1 అంటే కూడా అర్థం కాని పరిస్థితిలో ఉంది ఈ కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మండల నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గూడూరు పురపాలక కమిషనర్‌గా మల్లికార్జున రావు



**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త :** గూడూరు పురపాలక కమిషనర్‌గా మల్లికార్జున రావు బాధ్యతలు చేపట్టారు. ఈయన సాధారణ బదిలీల్లో భాగంగా గూడూరు పురపాలక కమిషనర్‌గా నియమితులైయ్యారు. ఈయన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ పదోన్నతి పై గూడూరు పురపాలక కమిషనర్‌గా వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ వెంకటేశ్వర్లు పదవీవిరమణ చేపట్టడంతో గూడూరుమున్సిపాలిటీకి నూతన కమిషనర్ మల్లికార్జున రావు బాధ్యతలు చేపట్టారు. అనంతరం పురపాలక సిబ్బంది అభినందనలు తెలిపారు.

## విద్యా ప్రమాణాలకు నిలయం ఎన్‌బికేఆర్ ఐఎస్‌టి

### ప్రాంగణ ఎంపికల్లో కొనసాగిస్తున్న హవా



**కోట,జూన్ 12 ప్రభాతవార్త :** కోట మండలం విద్యా నగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల 1979లో సూ మారు 47 సంవ్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండవ ఇంజినీరింగ్ కళాశాలగా స్థాపించబడిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఎం .శ్రీనివాసులు తెలిపారు. ఆమేరకు ఆయన శుక్రవారం కళాశాలలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లండించారు. ఈ కళాశాలను మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి స్థాపించారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన తనయుడు కరస్పాండెట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలకు ఆటనమాస్ స్టేటస్‌తో పాటు ఎన్.బి.ఎ,న్యాక్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఏగ్రేడ్ గుర్తింపు పోంది ఉన్నట్లు చెప్పారు. ఈ కళాశాలో కోర్సు వైజ్ ఆధునాతన భవనలు, ల్యాబ్లేలు, ఉన్నాయి.ప్రత్యే కంగా కంప్యూటర్స్ సైన్స్ విద్యార్థులకు కోరకు దాదాపు రూ 30 కోట్లుతో ఆధునాతనంగా నిర్మించిన భవనాలు ,కంప్యూర్ ల్యాబ్స్ ఉన్నాయని వివరించారు. ఇక్కడ పిహెచ్.డి ఎంటెక్ విద్యార్హతలు కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే సాంకేతిక విద్యా భోధన జరుగుతం దన్నారు.మొదటి సంవత్సం నుంచి ప్లేస్ మెంట్ కొరకు బైటెక్సెల్ కంపెనీ ట్రేనర్స్ చే ప్రత్యేక శిక్షణ జరుగు తుందన్నారు.విద్యార్దుల కోరిక మేరకు జిల్లా నలుమూలల నుంచి బస్సు సౌకర్యాం కల్పించడం జరిగిందన్నారు.కళాశాల ప్రాంగణంలోనే అబ్బాయిలకు, అమ్మాయిలకు వేరువేరుగా హాస్టల్ వసతి కలదు. విద్యార్ధుకు కేవలం విద్యే కాకుండా ఆటు క్రీడా రంగంలో కూడా రాణించేందుకు 14 ఎకరాల స్దలంలో ఇండోర్, అవుట్ డోర్స్‌గేమ్స్ కొరకు కేటాయం బడనది.వీటితో పాటు ఎన్‌సీసీ, నావల్ కోర్సులుకలవు. ఈ విద్యా సంవత్సరంలో అనేక బహుళ జాతి కంపెనీలు జరిపిన ప్రాంగణ ఎంపికల్లో అర్హత కలిగిన విద్యార్ధులు దాదాపు 70 శాతం విద్యార్ధులు ఎంపికైయ్యారు. నేదురుమల్లి ఫౌండేషన్ ద్వార ప్రతిభ కలిగిన విద్యార్ధులకు ఫీజులో రాయితీ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు.

## ఐఎస్ఐ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన నారాయణ విద్యార్థి

### -జాతీయస్థాయిలో 5వ ర్యాంకు కైవశం



**నెల్లూరు,జూన్12 ప్రభాతవార్త-విద్య** ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ (ఐఎస్ఐ) కలకత్తా ఎంతో ప్రతిష్టాత్మకంగానిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయణ బ్రహ్మదేవి క్యాంపస్ విద్యార్థి పి.రోహిత్ జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభకనపరిచారు.ఓపెన్ క్యాటగిరిలో 69వ ర్యాంకు, ఈ డబ్ల్యూఓస్ కేటగిరీలో జాతీయస్థాయిలో 5వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థి రోహిత్ కి శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలతో అభినందించారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతు కలకత్తాకు చెందిన ఐఎస్ఐ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో 84 మంది విద్యార్థులు అర్హత సాధించగా అందులో తమ నారాయణ బ్రహ్మదేవి ఐఐటి అకాడమీ విద్యార్థి రోహిత్5 వ ర్యాంకును కైవశం చేసుకోవటం గర్వకారణమన్నారు. రోహిత్ తమ గోమతి నారాయణ పాఠశాలలో 6నుండి పదవ తరగతి వరకు చదివారని అలాగే ఇంటర్ బ్రహ్మదేవంలోని ఐఐటి కళాశాలలో చదువుతూ ఇంటర్‌లో 1000 మార్కులకు గానూ 949 మార్కులు సాధించటం జరిగిందన్నారు. పోటీ పరీక్షలు ఏవైనా, జాతీయస్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ , ఇంకెవరికి సాధ్యం కాని రికార్డులను నారాయణ తిరగరాయటం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల విడుదలైన ఐఐటి ఫలితాల్లో కూడా తమ విద్యార్దులు 37,90వంటి ఉత్తమ ర్యాంకులు సాధించారని గుర్తుచేశారు. తమ పటిష్టమైన మైక్రో షెడ్యూల్, ఉత్తమ అధ్యాపకులు, అదునాతన టెక్నాలజీ వినియోగం వంటివి ఇంతటి ర్యాంకులు సాధించేందుకు దోహద పడుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో రోహిత్ మరింత ఉన్నత స్థాయి కి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్ జయకుమార్ రాయుడు, డీన్ సత్యనారాయణరెడ్డి, ఏజిఎం రవివర్మ, శ్రీనివాసులురెడ్డి, ప్రిన్సిపాల్ మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యానికి భరోసా.. హక్కులకు భద్రత చిన్నారుల్లో చైతన్యం

## నింపిన న్యాయ విజ్ఞాన సదస్సు సివిల్ జడ్జి వై.జె.పద్మజ



**కొడవలూరు, జూన్ 12 ప్రభాతవార్త:** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు ప్రతి చిన్నారికి విద్యా హక్కు కల్పించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వై.జె. పద్మశ్రీ అన్నారు. ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని విశ్వజనని బాలల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వై.జె. పద్మశ్రీ మాట్లాడుతూ ప్రతి ఏడాది జూన్ 12న నిర్వహించే ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం ప్రధాన ఉద్దేశం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం, బాలల హక్కులను పరిరక్షించడం, ప్రతి చిన్నారికి విద్యా అవకాశాలు కల్పించడమేనని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులపై చిన్నారులకు అవగాహన కల్పించారు.ఆశ్రమంలోని బాలలకు అందుతున్న భోజనం, వసతి, బాత్రూములు, వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డులు లేని వారికి సంబంధిత అధికారుల ద్వారా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నంబర్ 15100ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సి.హెచ్. విజయ్కుమార్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి. సురేష్, లోక్ అదాలత్ సభ్యుడు ఐ. శ్రీనివాసరావు, పారా లీగల్ వాలంటీర్లు పసల వేణుగోపాల్, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త :** కోవూరులోని రుక్మిణి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఎస్ఐఆర్‌పై బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సు సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి, రాష్ట్ర పీఏసీ సభ్యుడు ప్రసన్నకుమార్‌రెడ్డి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు కె. అనిల్ బాబు, వీరి చలపతిరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు నరసింహులురెడ్డి, కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై బీఎల్‌ఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు, జూన్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి జరగనున్న ఎస్ఐఆర్‌పై వైసీపీకి చెందిన బీఎల్‌ఏలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ముందుకు సాగాలని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. కోవూరులోని రుక్మిణి కళ్యాణ మండపంలో శుక్రవారం వైసీపీకి చెందిన బీఎల్‌ఏలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐఆర్‌పై ఆశించిన మేర అవగాహన లేకపోవడంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రులు సైతం ఓటమి పాలయ్యారన్నారు. ఒక్క ఓటే కదా అని తేలికగా తీసుకుంటే భవిష్యత్తులో నష్టపోయేది మనమే అన్నారు. ప్రతి బీఎల్‌ఏ వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించి స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుని పార్టీ కొరకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాయలమరాఠి అని దేనినైనా చేయగల సమర్థుడు అని, స్మిత పేరును సీతగా మార్చే ప్రక్రియ చేయడంలో ఆయన ఘనాపాటి అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందిన నాయకులు తక్కువ మెజార్టీతో ఓడిపోయారని, ఆయా నియోజకవర్గాల్లో తొలగించిన ఓట్లే ఎక్కువగా ఉన్నాయన్నారు. త్వరలో స్థానిక సంస్థలు రానున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ తమకిచ్చిన ఈ బాధ్యతను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా నెల రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ మృతిచెందిన, పర్మినెంట్‌గా దూర ప్రాంతాలకు వెళ్లిన వారిని గుర్తించి వాటిని తొలగించేలా చూడాలన్నారు. మన పార్టీకి సంబంధించి ఒక్క ఓటు కూడా తొలగింపుకు గురి కాకుండా దృష్టి పెట్టాల్సిన బాధ్యత బీఎల్‌ఏలదే అన్నారు. ఉన్న ఈ కొద్ది సమయాన్ని బీఎల్‌ఏలు స్థానిక నాయకులు సమన్వయం చేసుకుని పక్కా ప్రణాళికతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి శివశంకర్‌రెడ్డి ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో ద్వారా బీఎల్‌ఏలకు అవగాహన కల్పించారు. మీ మీద నమ్మకం ఉంచి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇచ్చిన ఈ బూత్‌ల బాధ్యతను బీఎల్‌ఏలు నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఒకవేళ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తే నష్టపోయేది పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని 384 బూత్‌లకు సంబంధించిన బీఎల్‌ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రెండేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

### - నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



**సైదాపురం, జూన్ 12, ప్రభా తవార్త** కూటమి ప్రభుత్వం రెం డేళ్ల పాలనలో రాష్ట్రంలో అభి వృద్ది శూన్యమని వైసీపీ వెంక టగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్‌కు మార్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వెన్నుపోటు పాల నకు రెండేళ్ల కార్యక్రమంలో భాగంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరిగిన పాపాన పోలేదని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలు అంటూ ప్రజలను ఘోరంగా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఆయన అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించి దేశంలోనే ఘనత సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. నియోజకవర్గ మండల నాయకులు కోడూరు కల్పలత, రామతులసి, మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, మాజీ సొసైటీఅధ్యక్షుడు గోగినేనిశివకుమార్‌నాయుడు, శ్రీనివాసులురాజు, అభిరాజు, యోగిరాజు,మాలకొం డారెడ్డి, వరప్రసాద్‌రాజు, కమలపూడి సుబ్బారెడ్డి, శివకుమార్ యాదవ్, శేఖర్‌నాయుడు, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.